ప్రభ మనం
TELUGU DAILY
RNI/APTEL/26/A3829
Gmail: prabhamanam@gmail.com
మంగళవారం 23-06-2026

# మండలం పరిధిలోని పగిడిరాయి సమీపంలోనే జొన్నగిరి గోల్డ్ మైన్జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభోత్సవానికి సీఎం రాక.. స్వాగత ఫ్లెక్సీలతో కళకళలాడుతున్న రహదారులు

**తుగ్గలి, జూన్ 22 ( ప్రభ మనం న్యూస్):** మండలం పరిధిలోని పగిడిరాయి సమీపంలోనే జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24వ తేదీన హాజరుకానున్న నేపథ్యంలో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని జొన్నగిరి ఉప్పర్ల పల్లె గుత్తి తుగ్గలి ప్రధాన రహదారులు, ప్రవేశ మార్గాలు వైపు వెళ్లే మార్గాలు స్వాగత ఫ్లెక్సీలు, బ్యానర్లతో నిండిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ చిత్రాలతో టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, మిద్దె రవికుమార్ యాదవ్ రవికుమార్ యాదవ్ లు మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గోల్డ్ మైన్స్ ప్రారంభోత్సవం ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక ఘట్టంగా భావిస్తున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటన విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి రాకతో జొన్నగిరి ప్రాంతానికి కొత్త గుర్తింపు వస్తుందని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీలతో నిండిపోయిన రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24వ తేదీన హాజరుకానున్న నేపథ్యంలో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని జొన్నగిరి ఉప్పర్ల పల్లె గుత్తి తుగ్గలి ప్రధాన రహదారులు, ప్రవేశ మార్గాలు వైపు వెళ్లే మార్గాలు స్వాగత ఫ్లెక్సీలు, బ్యానర్లతో నిండిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ చిత్రాలతో టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, మిద్దె రవికుమార్ యాదవ్ రవికుమార్ యాదవ్ లు మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గోల్డ్ మైన్స్ ప్రారంభోత్సవం




ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక ఘట్టంగా భావిస్తున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటన విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి రాకతో జొన్నగిరి ప్రాంతానికి కొత్త గుర్తింపు వస్తుందని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఫోటో రైట్ అప్ ఫ్లెక్సీలతో నిండిపోయిన రోడ్లు

# మండలంలో మొదలైన మొహారం వేడుకలు



**తుగ్గలి జూన్ 22( ప్రభ మనం న్యూస్)**మండల కేంద్రమైన తుగ్గలిలో మొహారం వేడుకలు ప్రారంభమయ్యాయి.హిందూ ముస్లిం లు కలసి జరుపుకునే ఏకైక ఒకే ఒక పండుగ మొహారం ఈ పండుగను ఈ పండుగను గ్రామంలో హిందూ ముస్లిం ఐక్యమత్యంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి పీర్ల దేవుళ్ళ ప్రతిమలను ఒక పెట్టెలో ఉంచుకుని గ్రామంలో ఉరేగిచారు.దీనినే పెట్టె వెళ్లడం అంటారు.ఈ రోజు మొదలుకుని 26 సాయంత్రం కు మొహారం వేడుకలు ముగిస్తారు.ఈ మధ్య రోజులలో రోజుకొక వేశధారనిలో ప్రజలు వేషాలు వేసి దేవుని మొక్కులు తీర్చుకుంటారు.ఈ మొహారం వేడుకలను తిలకించడానికి గ్రామ ఆడపడుచులు బంధువులతో పాటు పరిసర గ్రామ ప్రజలు తరలివస్తారు.

## గాయపడిన వారిని పరామర్శించిన టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం , జూన్ 22,మనం న్యూస్ ;** మంత్రాలయం వైసీపీ కార్యకర్త టీడీపీ కార్యకర్త ఈరన్న పై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోమవారం కర్నూలులో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈరన్న పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన కల్లుకుంట గ్రామానికి చెందిన శ్రీరాములు తమ్ముడు టిడిపి కార్యకర్తను అలాగే మేకడోన ప్రాంతానికి చెందిన టీడీపీ కార్యకర్తను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలను బెదిరించి, దాడులు చేసి వెనక్కి తగ్గించవచ్చని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమ. ప్రతి కార్యకర్త టీడీపీ పార్టీ మరియు నేను అండగా ఉంటామన్నారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టిడిపి పట్టణ అధ్యక్షుడు వరదరాజు , సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి లు ఉన్నారు.

## వాహనాలకు రాక పోకలు అంతరాయం



**మహానంది,జూన్,22,ప్రభ మనం, న్యూస్:** మండలం బోయలకుంట్ల మెట్ట ఒంగోలు హైవే జాతీయ రహదారి మీద చింతచెట్టు అడ్డంగా పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గాజులపల్లె ఆర్ఎస్ గాజులపల్లె గ్రామాలలో విద్యుత్ అంతరాయం కూడా ఏర్పడినట్లు తెలుస్తోంది. కిలోమీటర్ మేరా వాహనాలు నిలిచిపోయినట్లు సమాచారం. రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చెట్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ, మహానంది పోలీస్ సిబ్బంది స్థావరానికి చేరుకొని చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## మండలం లో మొహారం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఎస్.ఐ లు నరేష్,మల్లికార్జున: తుగ్గలి జూన్ 22 ప్రభ మనం న్యూస్:** మండలంలో మొహారం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తుగ్గలి ఎస్.ఐ నరేష్, జొన్నగిరి ఎస్.ఐ మల్లికార్జున లు అన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలోని ప్రజలు భక్తులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అల్లర్లు సృష్టించినా అరువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జాట్ మిషన్ తో డ్రైనేజీ ఛాంబర్లు శుభ్రం

**మంత్రాలయం , జూన్ , 22,మనం న్యూస్ ;-** జాట్ మిషన్ల్ తో డ్రైనేజీ ఛాంబర్లు శుభ్రం చేసినట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , ఎంపిటిసి బోయ వెంకటేష్ , డిప్యూటీ ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ బ్లాక్ కావడంతో పన్నగా హోటల్ వద్ద డ్రైనేజీ నీరు రోడ్డు పై చేరింది. విషయం తెలుసుకున్న డిప్యూటీ ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి అక్కడకు చేరుకొని గ్రామ పంచాయతీ , పారిశుద్ధ్య కార్మికులతో ఛాంబర్ శుభ్రం చేసే పనికి పురమాయించారు. డ్రైనేజ్ నీరు రహదారిలో పారడంతో కంపు కొడుతుండగా భక్తులు ముక్కులు మూసుకొని వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. డ్రైనేజీ చాంబర్ లు బ్లాక్ ను టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , ఎంపిటిసి బోయ వెంకటేష్ , డిప్యూటీ ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ చాంబర్లను శుభ్రం చేసేందుకు హైదరాబాద్ నుండి జాట్ మిషన్ ను తెప్పించామని తెలిపారు. నల్లవాగు వద్ద బ్లాక్ అయిన చాంబర్ ను శుభ్రం చేయించామని పేర్కొన్నారు. రాఘవేంద్ర కాలనీలో బ్లాక్ అయిన ఛాంబర్ ను శుభ్రం చేసిన సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఒక ప్రధాన రహదారిలో ఏర్పడిన డ్రైనేజీ జాట్ మిషన్ ద్వారా తొలగించారని తెలిపారు .హోటల్ నిర్వాహకులు ఘనకార్యం వల్ల ఛాంబర్ లో బ్లాక్ అవుతున్నాయని , గ్లాసులు ప్లేట్లు ,బాటిల్స్ వేయడం వల్ల ఈ దుస్థితి నెలకొందన్నారు. హోటల్ నిర్వహకులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని వ్యక్తం చేశారు. త్వరలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించేందుకు అనుమతి తీసుకుంటామని తెలిపారు . ఇప్పటికైనా అయినా హోటల్ , దుకాణాలు నిర్వహకులకు సహకరించాలన్నారు.

## మొహరం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

- సాంప్రదాయాల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించుకోండి
- రూరల్ సీఐ పులి శేఖర్




**తుగ్గలి, జూన్ 22 ( ప్రభ మనం న్యూస్):** పత్తికొండ రూరల్ సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించే మొహరం వేడుకలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని రూరల్ సీఐ పులి శేఖర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పోలీసుల అనుమతి పొందిన గ్రామాల్లోనే మొహరం వేడుకలను సంప్రదాయాలు, ఆచారాల ప్రకారం భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మొహరం వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే రౌడీ షీట్ తెరవడం జరుగుతుందని తెలిపారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే పండుగలను బంధుమిత్రులతో కలిసి సోదరభావంతో, ప్రశాంతంగా సంప్రదాయాల ప్రకారం జరుపుకోవాలని సీఐ పులి శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున, తుగ్గలి ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్

24న సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభం

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు



**సీఎం ప్రోగ్రాం ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ,ఎస్పీ లు**

**తుగ్గలి, జూన్ 22 ( ప్రభ మనం న్యూస్):** కర్నూలు జిల్లా తుగ్గలి మండలం పగిడిరాయి సమీపంలోని జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జొన్నగిరి గోల్డ్ మైన్స్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌లు గోల్డ్ మైన్స్ యాజమాన్యం, జిల్లా అధికారులు, స్థానిక అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యూ పాయింట్, బహిరంగ సభ ప్రాంగణం, వాహనాల పార్కింగ్, రహదారుల ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనే ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్, స్థానిక నాయకులు పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి, మిద్దె వెంకటేష్ యాదవ్, మిద్దె రవి యాదవ్, ఆర్డీఓ ఓబులేసు, డీఎస్పీ వెంకటరామయ్య, తహసీల్దార్ రవి, ఎంపీడీవో విశ్వమోహన్, సీఐ పులి శేఖర్, ఎస్ఐలు మల్లికార్జున, నరేష్, పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, నారాయణస్వామి, మైన్స్ జిఎం బాలాజీ పిఆర్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు యాప్ ను రద్దు చేయాలని

- కౌలు రైతులకు, దేవాలయ భూములకు, రీ సర్వేలో పేర్లు తప్పిపోయిన రైతులందరికీ ఎరువులు ఇవ్వాలి....
- అడిగిన వారి అందరికీ ఎరువులు లింకు లేకుండా ఇవ్వాలి.....




కౌతాళం జూన్ 22 మనం ప్రభ న్యూస్: కౌతాళం మండల కేంద్రం నందు రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టదాయకమైన ఎరువుల యాప్ ను రద్దు చేయాలని, ఈ యాప్ వల్ల చాలామంది రైతులకు నష్టం కలుగుతుందని తాహసిల్దార్ గారికి, వ్యవసాయ అధికారి గారికి స్పందనలో మెమొరండం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అదును చూసి ఎరువుల ధరలను పెంచి, రైతులు బాగుపడకూడదని ఉద్దేశంతో ఎరువులు యాప్ ను తెచ్చి రైతులను దివాలా తీయించి, కార్పొరేట్ శక్తులకు భూములను అప్పగించాలని ఉద్దేశంతో ఈ యాప్ లను తీసుకురావడమైనదని ఆయన అన్నారు. ఎరువుల అంగళ్లు వారు యూరియా ఎరువులతో పాటు లింకు పెట్టి ఇతర ఎరువులను అంటగడుతున్నారు అని ఆయన అన్నారు. మండలంలో చాలామంది కౌలుకు భూములు చేస్తున్నారు ఈ యాప్ వల్ల కౌలు రైతులకు ఎరువులు దొరకవు అని ఆయన అన్నారు అదే రకంగా మండలంలో హంపి విరపాక్ష స్వామి దేవాలయం భూములు, రాఘవేంద్ర స్వామి దేవాలయం భూములు, గ్రామాల్లో ఉన్న దేవుళ్ళ భూములు రైతులు చేస్తున్నారు. వీరికి ఏ రకంగా ఎరువులు ఇస్తారని ఆయన వ్యవసాయ అధికారిని ప్రశ్నించడం అయినది. అందుకు ఈ యాప్ తీసేసి పాత పద్ధతిలో ఎరువులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి ఈరన్న తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి

# ఆలయ ముఖద్వార నిర్మాణానికి దాతలు విరాళాలు

## ఉప్పర తిప్పన్న, ఉప్పర శకుంతలమ్మ

## ఉప్పర శ్రీనివాసులు, ఉప్పర వీరేష్





**పెద్దకడబూరు జూన్ 22 :** ప్రభ మనం న్యూస్: పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామ శివారుల్లో వెలసిన శ్రీ వ్యాసరాయ ప్రతిష్ఠిత శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవస్థానం రాతిశిల ముఖద్వార నిర్మాణానికి భక్తులు ఉదారంగా విరాళాలు అందజేశారు. బసలదొడ్డి గ్రామానికి చెందిన ఉప్పర తిప్పన్న, ఉప్పర శకుంతలమ్మ కుమారులు ఉప్పర శ్రీనివాసులు, ఉప్పర వీరేష్ ఆలయ ముఖద్వార నిర్మాణం కోసం రూ.51,000 విరాళంగా అందజేశారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్‌కు చెందిన భక్తుడు చిత్రాల ఈరన్న రూ.5,400 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి, ఆలయ కమిటీ సభ్యుడు పరసాని అన్నమయ్య దాతలను ఫలమంత్రాక్షతలతో ఆశీర్వదించి, వారి సేవాభావాన్ని అభినందించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు వచ్చి సహకరించడం ఆనందదాయకమని, ముఖద్వార నిర్మాణం పూర్తయితే దేవస్థానానికి మరింత శోభ చేకూరుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# ఈ నెల 25న ఏపీ సీఎం మంత్రాలయం రాక

హెలిప్యాడ్ మరియు సభ ప్రాంగణ పరిశీలనలో మంత్రాలయం ఇంచార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి

మంచాల సొసైటీ ఎన్. రామకృష్ణ రెడ్డి , పోలీసులు అధికారులు



**మంత్రాలయం , జూన్ ,22,మనం న్యూస్ ;-** ఈ నెల 25వ తేదీన మంత్రాలయం నియోజకవర్గనికి రాష్ట్ర ముఖ్యమంత్రి , నవ్యాంధ్ర రూపకర్త తెలుగువారి ఆత్మవిశ్వాసం నారా చంద్రబాబు నాయుడు వస్తున్నట్టు మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర అన్నారు. ఈ సందర్భంగా సోమవారం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి , పోలీసులు అధికారులతో కలిసి మంత్రాలయం,మాధవరం మరియు కోసిగి నందు హెలిప్యాడ్ మరియు సభ ప్రాంగణ మా ముఖ్య నాయకులు మరియు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమములో కౌతాళం మండలాధ్యక్షులు సురేష్ నాయుడు , సీనియర్ నాయకులు ముత్తురెడ్డి,రామిరెడ్డి, గోపాల్ రెడ్డి,నర్సిరెడ్డి,హరివిలి వీరేష్, కోసిగయ్య యువ నాయకులు రాకేష్ రెడ్డి మరియు మీడియా మిత్రులు, పోలీసు అధికారులు పాల్గొనడం జరిగినది

# పెద్దకడబూరు యువతికి అరుదైన పురస్కారం

## గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పురష్కారం అందుకున్న హారిక కీర్తన

### పెద్దకడబూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు....

**పెద్దకడబూరు జూన్ 22 : ప్రభ మనం న్యూస్:** విద్యారంగంలో ప్రతిభ కనబర్చి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన పెద్దకడబూరుకు చెందిన యువతి మీనుగ హారిక కీర్తన అరుదైన పురస్కారాన్ని అందుకున్నారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె మాస్టర్ ఆఫ్ సైన్స్ (కెమిస్ట్రీ) పట్టాను అందుకున్నారు. పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి జెర్మియా, అంగన్వాడీ కార్యకర్త పద్మమ్మ దంపతుల కుమార్తె అయిన మీనుగ హారిక కీర్తన 2022 విద్యా సంవత్సరంలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విశిష్ట శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పట్టా స్వీకరించడం ఆమె విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఉన్నత విద్యలో విశేష ప్రతిభ కనబర్చి విశ్వవిద్యాలయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయంతో హారిక కీర్తన యువతకు ఆదర్శంగా నిలిచారని పలువురు అభినందించారు. "లక్ష్యసాధనకు కృషే మార్గం" అనే సందేశాన్ని తన విజయంతో మీనుగ హారిక కీర్తన మరోసారి నిరూపించారు. పెద్దకడబూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.







# పురుగుమందుల వినియోగం తగ్గించాలి

రైతన్న మీకోసం' కార్యక్రమంలో పిలుపు

ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేస్తున్న

టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి...

వ్యవసాయ అధికారిని సుచరిత




**పెద్దకడబూరు జూన్ 22 : ప్రభ మనం,న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా తీర్చిదిద్దుకోవచ్చని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దకడబూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో అధికంగా పురుగుమందులు, రసాయన ఎరువుల వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ సాగు విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.రైతులు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేస్తే మంచి ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలను స్వీకరించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, నాణ్యమైన దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అధికారులు గ్రామంలోని రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, పంటల బీమా, సబ్సిడీ పథకాలు, ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తలారి మీ సేవ ఆంజనేయులు, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయాభివృద్ధికి అండగా కూటమి ప్రభుత్వం

- టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున
- సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప
- సొసైటీలో ఎరువుల పంపిణీ కార్యక్రమం




**పెద్దకడబూరు జూన్ 22 :ప్రభ మనం,న్యూస్:** రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప,టీడీపీ మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున పేర్కొన్నారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘువేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు సీఈవో నరసింహమూర్తి ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ప్రతి అడుగు వేస్తోందన్నారు. పంటల సాగు సమయంలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సొసైటీల ద్వారా ఎరువులను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన ఎరువులను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, సొసైటీ ద్వారా అందుబాటులో ఉన్న అన్ని సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది వీరేష్, వ్యవసాయ సహాయకుడు హరితేజ, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు,ఈరన్న, చంద్ర, హనుమంతు, నాగప్ప, నాగరాజు, నాగేష్, లింగన్న, బీరలింగ, వెంకటేష్, కడబూరి తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఎరువులను అందుకున్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువుల పంపిణీ చేపట్టడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు కార్యక్రమ నిర్వాహకులకు గ్రామ రైతులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com